తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
కరీంనగర్ - నిజామాబాద్
రాజన్న సిరిసిల్ల | కామారెడ్డి
పెద్దపల్లి | జగిత్యాల
గురువారం
11 డిసెంబర్ 2025
పేజీలు : 8
Follow :

## రక్షణతో పని చేద్దాం.. ప్రమాదాలను పారద్రోలుదాం
### ఆర్జీ-2 ఏరియా జీఎం బండి వెంకటయ్య

**యైటింక్లయిన్ కాలనీ డిసెంబర్ 10 (జనంసాక్షి) :** గనిలో ప్రమాదాలను లేకుండా రక్షణతో కూడిన బొగ్గు ఉత్పత్తిని సాధించేలా పని చేయాలని ఆర్జీ-2 ఏరియా జీఎం బండి వెంకటయ్య అన్నారు. బుధవారం 56వ రక్షణ వారోత్సవాల్లో భాగంగా వకీలుపల్లి గని ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిధిగా, తనిఖీ బృందంతో కలిసి హాజరై మాట్లాడారు. రక్షణ గని పని స్థల్లాలోనేకాక ఇంటిలోనూ, బయటికి వెళ్లినప్పుడు, రోడ్డు మీద, ప్రతి పనిలోనే జాగ్రత్తగా ఉండాలన్నారు. బైక్‌పై వెళ్లినప్పుడు హెల్మెట్, కారులో వెళ్లేటప్పుడు సేఫ్టి సీటు బెల్టు ధరించాలని ఉద్యోగులకు సూచించారు. నేటి యువ కార్మికులు జనరల్ అసిస్టెంట్లుగానే ఉండకుండా సంస్థ కల్పించిన ప్రమోషన్లు తీసుకుని వృత్తి నైపుణ్యాన్ని పెంపొందించుకోని సంస్థ అభివృద్ధికి తోడ్పడాలన్నారు. పిల్లల భవిష్యత్తు కోసం తమ రెండేళ్ల సర్వీస్ వదులుకొని వారసత్వ ఉద్యోగాలు పొందుతున్నారని కాబట్టి ఏలాంటి గైరుహాజరు లేకుండా విధులకు హాజరవుతూ కుటుంబ సంక్షేమానికి సంస్థ ఎదుగుదలకు దోహదపడాలని సూచించారు. విధులకు హాజరు కావడానికి ఇంటి నుండి ముందే బయలుదేరితే రోడ్డు ప్రమాదాలు తగ్గించవచ్చునని అన్నారు. అత్యధిక ప్రమాదాలు మానవ తప్పిదాల వల్లే జరుగుతున్నాయని తెలిపారు. ఆనంతరం ఉద్యోగులచే రక్షణ ప్రతిజ్ఞ చేయించారు. గని ఉద్యోగి రాకేష్ బృందం రక్షణ మీద చేసిన టెస్ట్ అండ్ డ్రెస్ రూఫ్ అండ్ సైడ్స్, ఎలక్ట్రికల్ లోటస్ సిస్టం, నాకౌట్ లాగౌట్ తదితర ప్రమాదాల నివారణ కోసం చేసిన నాటిక ఎంతగానో ఆహుతులను అలరించాయి. ఆనంతరం క్విజ్‌లో గెలుపొందిన వారికి బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు పి. శ్రీనివాస్, దేశాయ్, సముద్రాల శ్రీనివాస్, డా॥ ఆదినారాయణ, మధుసూధన్, ఎస్ఓటుజీఎం రాముడు, రక్షణాధికారి సంతోష్ కుమార్, ఏజీఎం (ప) అరవిందరావు, గని ఏజెంట్ నెహ్రు, మేనేజర్ రవికిరణ్, సంక్షేమాధికారి నరేష్ తదితరులు పాల్గొన్నారు.






### ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా
## కట్టుదిట్టమైన ఏర్పాట్లు
### సి.ఐ వెంకటేశ్వర్లు

**రుద్రంగి డిసెంబర్ 10 (జనంసాక్షి)**
రుద్రంగి లో గురువారం రోజు జరగబోయే సర్పంచ్ ఎన్నికల సందర్భంగా నిర్వహించే బందోబస్తు పై పోలీస్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన సి. ఐ వెంకటేశ్వర్లు. ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా సిబ్బంది పని చేయాలని పోలింగ్ సెంటర్ వద్ద ఎలాంటి గొడవలు జరగకుండా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని అన్నారు. ఓటు వేయడానికి పోలింగ్ సెంటర్ కు వచ్చే ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా క్యూ లైన్ ఏర్పాటు చేశామని ఎన్నికలు జరిగే పోలింగ్ సెంటర్ నుండి 200 ల మీటర్ల వరకు ఎలాంటి ప్రచారాలు చేయరాదని గుంపులుగా ఉండరాదని అన్నారు. ఓటర్లను ప్రలోభ పెట్టి భయభ్రాంతులకు గురి చేస్తే ఎన్నికల నియమావళి ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా ఏర్పాట్లు పూర్తి చేశామని ఓటర్లు నిర్భయంగా వచ్చి తమ ఓటుహక్కును వినియోగించుకోవాలని గ్రామ ప్రజలు ఎన్నికల అధికారులకు పోలీస్ అధికారులకు పూర్తిగా సహకరించాలని కోరారు.

### మొదటి విడత పంచాయితీ పోలింగ్‌కు
# కట్టుదిట్టమైన పోలీస్ బందోబస్త్..

- ○ స్వేచ్ఛ, నిష్పక్షపాతంగా శాంతియుతంగా ఎన్నికల నిర్వహణే లక్ష్యం..
- ○ రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా..



**గోదావరిఖని, జనంసాక్షి :**
పోలీసుల పటిష్టమైన భద్రతతో స్వేచ్ఛ, నిష్పక్షపాతంగా, శాంతియుత వాతావరణంలో ఎన్నికల నిర్వహణకు సిద్ధంగా ఉన్నామని రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా పేర్కొన్నారు. రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధి పెద్దపల్లి జోన్ మొదటి విడత కాల్వ శ్రీరాంపూర్, కమాన్ పూర్, రామగిరి, మంథని, ముత్తారం 05 మండలాలలో 95 గ్రామపంచాయతీలు 685 పోలింగ్ కేంద్రాలలో, 135 పోలింగ్ లొకేషన్స్, మంచిర్యాల జోన్ పరిధిలో.. దండేపల్లి, జన్నారం, లక్షెట్టిపేట 04 మండలాలలో 81 గ్రామ పంచాయతీలు, 514 పోలింగ్ కేంద్రాలలో,143 పోలింగ్ లొకేషన్స్.మొత్తం రామగుండము పోలీస్ కమిషనరేట్ పరిధి లో 1712 మొత్తం పోలింగ్ కేంద్రాలలో సాధారణ పోలింగ్ కేంద్రాలు-1174, క్రిటికల్ పోలింగ్ కేంద్రాలు- 538.
ఎన్నికల ముందు రోజు, ఎన్నికల రోజు, ఫలితాలు వెల్లడించిన తరువాత ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు, అల్లర్లు, గొడవలు జరగకుండా ముందస్తు బందోబస్తు ఏర్పాట్లు చేయడం జరిగింది.పెద్దపల్లి జోన్ పరిధిలో 04 (గోదావరి బ్రిడ్జ్ , ఎక్లాస్ పూర్, దుబ్బపల్లి ,గుంపుల ) మంచిర్యాల జోన్ పరిదిలో 05 (పారేపల్లి %శ% రోడ్,తాండూర్ ఐబి,ఇందానపల్లి ఫారెస్ట్ చెక్ పోస్ట్,గూడెం ,ఇందారం) ల వద్ద ఏర్పాటు చేసినా చెక్ పోస్ట్ లలో నిరంతరం నిఘా వ్యవస్థ ఏర్పాటు చేసి 24 / 7వాహనాల తనిఖీలు నిర్వహించడం జరుగుతుంది.ఎన్నికల కోడ్ అమలు చేయబడిన రోజు నుండి రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో
నగదు : 03 కేసు లలో 6,84,910 లక్షలు సిజ్
లిక్కర్ సంబందించి 200 కేసు లలో 1323 లీటర్లు సిజ్ దాని విలువ 8,57,553
గంజాయి 03 కేసులు 1750 గ్రామ్స్ సిజ్, దాని విలువ 87,000
పిడియస్ రైస్ కేసు 01, 17 క్వింటాళ్లు సిజ్, దాని విలువ 30,000
మొత్తం విలువ 16,59,463

- ✓ రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధి లో 357 కేసులలో 781 మందిని బైండోవర్ చేయడం జరిగింది.
- ✓ రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఇద్దరిపై పై 01 ఎన్నికల ప్రవర్తన

**మిగతా 2లో**

## ఆటో బోల్తా.. విద్యార్థి మృతి : గ్రామంలో విషాదం

**బిచ్కుంద జుక్కల్ డిసెంబర్ 12 (జనంసాక్షి):** ఆటో బోల్తా పడి విద్యార్థి మృతి చెందిన ఘటన కామారెడ్డి జిల్లా జుక్కల్ మండలంలో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం జుక్కల్ మండలంలోని సావర్ గావ్ గ్రామం లో ఉదయం విద్యార్థులను తీసికొని పాఠశా లకు వెళ్తున్న ఓ ఆటో బోల్తా కొట్టింది. ఈ ప్రమాదంలో పదో తరగతి చదువుతున్న ప్రణవ్ (15) సంవత్సరాలు తలకు బలమైన గాయామై అక్కడిక్కడే మృతి చెందాడు. మరో 14 మంది విద్యార్థులకు స్వల్ప గాయాలైయ్యాయి. వారిని చికిత్స కోసం ఆసుపత్రికి తరలించారు. దీంతో గ్రామంలో విషాదం చోటు చేసు కుంది. సావర్ గావ్ గ్రామం నుండి ఖండే బల్లూరు ప్రభుత్వ పాఠశా లకు వెళ్తుండగా ఈ ప్రమాదం చోటు చేసుకుంది. డ్రైవర్ అజాగ్రత్త వల్లనే ఈ ప్రమాదం చోటు చేసుకున్నట్లు స్థానికులు చెబుతున్నారు. సమాచారం తెలుసుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని దర్యాప్తు చేసారు. చేతికి వచ్చిన కుమారుడు కళ్ళముందే ప్రమాదంలో చనిపోవడంతో తల్లి గుండె తల్లడిల్లి పోయింది. విద్యార్థి మృతుదేహాన్ని చూసి బోరున విలపించింది.





## డిస్ట్రిబ్యూషన్ సెంటర్లను సందర్శించిన కలెక్టర్

**నిజామాబాద్ బ్యూరో, డిసెంబర్ 10 జనంసాక్షి**
గ్రామ పంచాయతీ మొదటి విడత ఎన్నికల పోలింగ్ నిర్వహణ కోసం సిబ్బందికి ఎన్నికల సామాగ్రి పంపిణీ నిమిత్తం ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ సెంటర్లను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి బుధవారం సందర్శించారు. బోధన్ రెవెన్యూ డివిజన్ పరిధిలోని వర్ని, చందూర్, మోస్రా మండల పరిషత్ కార్యాలయాలలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ సెంటర్లలో ఎన్నికల సామాగ్రి పంపిణీ



# మొదటి విడత పంచాయితీ పోలింగ్‌కు కట్టుదిట్టమైన పోలీస్ బందోబస్త్..

నియమా నియమావళిని ఉల్లంఘించినటువంటి కేసుల నమోదు చేయడం జరిగింది . రామగుండం పోలీస్ కమీషనరేట్ పరిధిలో 35 గన్ లైసెన్సు కలిగినటువంటి 34 మంది గన్స్ డిపాజిట్ చేయడం జరిగింది. 01 ట్రాన్స్ఫర్ చేయడం జరిగింది. 30 లైసెన్సులు 47 గన్స్ బ్యాంకులకు సంబంధించినవి కలవు. మొదటి విడత గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో డీసీపీ -02, ఏసీపీ -06, సీఐ-30,ఎస్ ఐ లు - 95, ఏఎస్ ఐ / హెడ్ కానిస్టేబుల్- 270, కానిస్టేబుల్ - 520, హోం గార్డ్స్ - 240, ఆర్మ్డ్ సిబ్బంది - 170, %ు=% టీమ్స్ - 72, మిగతా సిబ్బంది -200 సుమారు 1600 మంది సిబ్బందితో బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగింది.రామగుండం కమిషనరేట్ పరిధిలో జరగబోయే మొదటి విడత గ్రామ పంచాయితీ ఎన్నికలు శాంతియుతంగా, నిష్పక్షపాతంగా సాగేందుకు విస్తృతమైన పోలీస్ బందోబస్త్ ఏర్పాటు, ఎన్నికల ప్రక్రియ సజావుగా కొనసాగేందుకు అవసరమైన అన్ని భద్రతా చర్యలు తీసుకున్నామని తెలిపారు. కంట్రోల్ రూమ్, క్విక్ రెస్పాన్స్ టీమ్స్, సమస్యత్మక పోలింగ్ కేంద్రాల వద్ద స్ట్రైకింగ్, స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్‌లు సిద్ధంగా ఉన్నాయని, పోలీస్ పికెట్‌లు, మొబైల్ ప్యాట్రోలింగ్ ఏర్పాటు చేశాం అని తెలిపారు. గుంపులుగా తిరగడం, గొడవలకు, బెదిరింపులకు, దాడులకు పాల్పడడం, డబ్బు, మద్యం, బహుమతుల పంపిణీ, ఓటర్లను ప్రభావితం చేసే చర్యలకి పాల్పడడం నిబంధనలకు విరుద్ధం, ఎన్నికల నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలు శాంతియుతంగా, ధైర్యంగా స్వేచ్ఛయుత వాతావరణం లో తమ ఓటు హక్కు వినియోగించుటకు అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు.

## వైద్య విధాన పరిషత్‌ను రద్దు చేసి.. డైరెక్టర్ ఆఫ్ సెకండరీ హెల్త్ సర్వీసెస్‌ను ఏర్పాటు చేయాలి

### టీజీఎంఈయూ డిమాండ్



**హుజురాబాద్, డిసెంబర్ 10 (జనంసాక్షి) :** వైద్య విధాన పరిషత్ (వీవీపీ)ను తక్షణమే రద్దు చేసి, దాని స్థానంలో డైరెక్టర్ ఆఫ్ సెకండరీ హెల్త్ సర్వీసెస్‌ను ఏర్పాటు చేయాలని ఏఐటీయూసీ అనుబంధ తెలంగాణ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ (టీజీఎంఈయూ) రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. అంతేకాక, వీవీపీ ఉద్యోగులందరికీ ట్రెజరీ (010 హెడ్) ద్వారా వేతనాలను చెల్లించాలని యూనియన్ కోరింది.యూనియన్ రాష్ట్ర సమితి పిలుపు మేరకు బుధవారం హుజురాబాద్ ఏరియా ఆసుపత్రి ఉద్యోగులు సామూహికంగా సంతకాల సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించి వినతి పత్రాన్ని సూపరిండెంట్ నారాయణరెడ్డి కి అందజేశారు. ఈ సందర్భంగా యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు స్వాతి మాట్లాడుతూ... 1986లో ఏర్పాటైన వైద్య విధాన పరిషత్‌లో పనిచేస్తున్న ఉద్యోగులు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ ఉద్యోగులుగా పరిగణించక పోవడం, వేతన సవరణ సంఘానికి (పీఆర్సీ) వినతులు సమర్పించే అవకాశం లేకపోవడం, ట్రెజరీ ద్వారా వేతనాలు చెల్లించకపోవడం వంటి కారణాల వల్ల ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆమె తెలిపారు.పక్క రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్‌లో ఇప్పటికే వైద్య విధాన పరిషత్‌ను రద్దు చేసి డైరెక్టర్ ఆఫ్ సెకండరీ హెల్త్ సర్వీసెస్‌ను ఏర్పాటు చేశారని, అదే విధానాన్ని తెలంగాణలో కూడా అమలు చేయాలని ఆమె ప్రభుత్వాన్ని కోరారు.తమ డిమాండ్లను అధికారులకు తెలియజేయడానికి దశలవారీగా చేపట్టిన ఆందోళనలో భాగంగా, రాష్ట్రవ్యాప్తంగా అన్ని వైద్యశాలల ఉద్యోగులు సామూహికంగా సంతకాలను సేకరించి అధికారులకు అందజేయడం జరిగిందని పేర్కొన్నారు. తమ డిమాండ్లను ప్రభుత్వం వెంటనే నెరవేర్చకపోతే ఆందోళనను మరింత ఉధృతం చేస్తామని ఆమె హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు సులోచన, సునీత, శోభ, జమున, జ్యోతి, స్నేహ, సుజాత, మమత ,శాంతి కల ఉద్యోగులు పాల్గొన్నారు.

# డిస్ట్రిబ్యూషన్ సెంటర్లను సందర్శించిన కలెక్టర్

తీరుతెన్నులను కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలలో అందుబాటులో ఉన్న సదుపాయాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. తాగునీటి వసతి, వైద్య శిబిరం, అల్పాహారం, భోజన వసతి, షామియానాలు ఇతర అన్ని వసతులు ఏర్పాటు చేయగా, పీ.ఓ, ఓ.పీ.ఓలతో కూడిన బృందాలన్నీ హాజరయ్యారా లేదా అని కలెక్టర్ ఆరా తీశారు. ఎలాంటి లోటుపాట్లు, గందరగోళానికి తావులేకుండా సిబ్బందికి పోలింగ్ సామాగ్రిని పక్కాగా అందించాలని, చెక్ లిస్టు ఆధారంగా ఎన్నికల నిర్వహణకు అవసరమైన సామాగ్రి అందినదా, లేదా అన్నది జాగ్రత్తగా పరిశీలించుకోవాలని కలెక్టర్ హితవు పలికారు. పోలింగ్ సిబ్బందితో పాటు ఓటింగ్ కేంద్రాల వద్ద బందోబస్తు నిర్వహించే పోలీసు సిబ్బందిని తరలించేందుకు సిద్ధంగా ఉంచిన వాహనాలను పరిశీలించి, సకాలంలో నిర్దేశిత పోలింగ్ కేంద్రాలకు సిబ్బంది చేరుకునేలా పర్యవేక్షణ జరపాలని అధికారులను ఆదేశించారు. పోలింగ్ సామాగ్రి, ప్రత్యేకించి బ్యాలెట్ పేపర్లు తరలించే సమయం లో తప్పనిసరిగా సాయుధ పోలీసులతో కూడిన బందోబస్తు ఉండాలని అన్నారు. ఎలాంటి ఇబ్బందులు తలెత్తినా వెంటనే తమ దృష్టికి తేవాలని ఆర్‌ఓలకు సూచించారు. కలెక్టర్ వెంట స్థానిక అధికారులు ఉన్నారు. ఇదిలాఉండగా, నవీపేట మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ సెంటర్ ను ఎన్నికల పరిశీలకులు శ్యాంప్రసాద్ లాల్ సందర్శించారు. పోలింగ్ మెటీరియల్ పంపిణీ తీరును పరిశీలించారు.

**ఓటింగ్ కోసం 18 రకాల గుర్తింపు కార్డులలో ఏదైనా చూపవచ్చు**

ఈ నెల 11, 14, 17 తేదీలలో మూడు విడతల్లో జరగనున్న గ్రామ పంచాయతీ ఎన్నికల సందర్భంగా ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు పోలింగ్ కేంద్రాలకు వెళ్ళేటపుడు 18 రకాల గుర్తింపు కార్డులలో ఏదైనా ఒక దానిని తమ వెంట తీసుకెళ్లాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి సూచించారు.

1) ఓటర్ కార్డు
2) ఆధార్ కార్డు
3) జాతీయ గ్రామీణ ఉపాధి హామీ జాబ్ కార్డు
4) ఫోటోతో కూడిన పోస్ట్ ఆఫీస్/ బ్యాంక్ పాస్ బుక్
5) కార్మిక మంత్రిత్వ శాఖ ఇచ్చిన హెల్త్ ఇన్సూరెన్స్ స్మార్ట్ కార్డు
6) డ్రైవింగ్ లైసెన్స్
7) పాన్ కార్డ్
8) ఫోటోతో కూడిన ఎస్సీ, ఎస్టీ, బీసీ కుల ధృవీకరణ పత్రాలు
9) ఇండియన్ పాస్పోర్ట్
10) ఫోటోతో కూడిన పెన్షన్ డాక్యుమెంట్
11) కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలచే జారీ చేయబడిన ఉద్యోగ గుర్తింపు కార్డు
12) ఎంపీ, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలకు ఇచ్చిన అధికారిక గుర్తింపు కార్డు
13) దివ్యాంగుల గుర్తింపు కార్డు
14) పట్టాదార్ పాస్ పుస్తకం
15) రేషన్ కార్డు
16) ఫోటోతో కూడిన ఆయుధ లైసెన్స్ పత్రం
17) ఫ్రీడం ఫైటర్ ఐ.డీ కార్డ్
18) ఆర్జీఐ ద్వారా జారీ చేయబడిన ఎన్.పీ.ఆర్ స్మార్ట్ కార్డు

పై వాటిలో ఏదైనా ఒక దానిని చూపించి ఓటు వేయవచ్చని కలెక్టర్ సూచించారు. ప్రతి ఓటరు తమ ఓటు హక్కును వినియోగించుకుని ప్రజాస్వామ్య స్ఫూర్తిని చాటాలని కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి కోరారు.

# ఒక్కసారి అవకాశం ఇవ్వండి గ్రామ అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తా..

**○ ఆడబిడ్డ పుడితే బంగారు తల్లి పథకం ద్వారా రూ.5016అందజేస్తా.. ○ ఐదేళ్లు కోతుల సమస్య లేకుండా చేస్తా.. ○ బ్యాట్ గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్న సర్పంచ్ అభ్యర్థి కాటం సంపత్ రెడ్డి**



**చిగురుమామిడి డిసెంబర్10( జనంసాక్షి):** ఒక్కసారి గ్రామ సర్పంచ్ గా అవకాశం ఇస్తే గ్రామ అభివృద్ధే లక్ష్యంగా నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానని లంబాడిపల్లి సర్పంచ్ అభ్యర్థి కాటం సంపత్ రెడ్డి ప్రజలను కోరారు.బుధవారం కాటం సంపత్ రెడ్డి లంబాడిపల్లె గ్రామ ప్రజలకు కొన్ని హామీలతో కూడిన మేనిఫెస్టోను విడుదల చేశారు.తనను సర్పంచ్ గా ప్రజలు ఎన్నుకుంటే ఐదు సంవత్సరాలపాటు కోతుల సమస్య లేకుండా చేస్తానని,చిగురుమామిడి నుండి లంబాడిపల్లె వరకు విద్యుత్ దీపాలు ఏర్పాటు చేస్తానని చెప్పారు.ఆడబిడ్డ పుడితే బంగారు తల్లి పథకం ద్వారా 5016రూపాయలను 21రోజులలోనే ఫిక్స్ డిపాజిట్ చేస్తానని చెప్పారు.అర్హులైన ప్రతి నిరుపేద కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు,అర్హులైన ప్రతి ఒక్కరికి పింఛన్లు అందేటట్లు చొరవ తీసుకుంటానని చెప్పారు.గ్రామంలోనీ అన్ని కుల సంఘాలకు ప్రభుత్వం ద్వారా కమ్యూనిటీ హాల్ భవనాలను నిర్మించేందుకు కృషి చేస్తానని చెప్పారు.మహిళా సంఘం భవనం పూర్తి చేసి,ఎస్సీ, బీసీ కార్పొరేషన్ ద్వారా అర్హులైన యువకులకు ప్రత్యేక చొరవ తీసుకొని సబ్సిడీ లోన్లు ఇప్పిస్తానని చెప్పారు.చిగురుమామిడి చెరువు మతడి వద్ద దహన సంస్కారాలను నిషేధించుటకు ప్రజలందరి సహకారంతో ప్రత్యేక చొరవ తీసుకొని కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లి ఆ సమస్యను పూర్తిగా నివారించడానికి కృషి చేస్తానని చెప్పారు.విద్యావంతులకు నిరుద్యోగ యువతీ యువకులకు ప్రైవేట్ సెక్టార్ లో తనకున్న పరిచయాల ద్వారా ఉద్యోగాలు ఇప్పించేందుకు ప్రత్యేక చొరవ తీసుకుంటానన్నారు. ఎవరికి ఎలాంటి ఆపద వచ్చినా కరీంనగర్ హైదరాబాద్ లాంటి ప్రాంతాలకు ఉచితంగా తన వాహనములో తీసుకువెళ్లి వస్తానని చెప్పారు.ప్రజా సేవ చేయాలన్న మహోన్నత లక్ష్యంతో సర్పంచ్ అభ్యర్థిగా ప్రజల ముందుకు వస్తున్నానని బ్యాట్ గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని గ్రామ ప్రజలను సంపత్ రెడ్డి కోరారు. గడపగడపకు ప్రచారంలో భాగంగా ప్రజల వద్దకు వెళ్తే ప్రజల నుండి అనూహ్య స్పందన లభిస్తుందని సంతోషం వ్యక్తం చేశారు.అన్ని వర్గాల ప్రజల మద్దతుతో ముందుకు వెళ్తున్నట్లు చెప్పారు.

# శాంతియుత ఎన్నికలే లక్ష్యం

### పెద్దపల్లి డీసీపీ బి. రామ్ రెడ్డి

**పెద్దపల్లి,డిసెంబర్ 10(జనంసాక్షి) :** మొదటి విడత స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో, మంథని డిస్ట్రిబ్యూషన్ సెంటర్ నందు అధికారులకు, సిబ్బందికి ఎన్నికల విధులపై సమగ్ర సమావేశం నిర్వహించబడింది. ఈ సందర్భంగా పెద్దపల్లి డీసీపీ మాట్లాడుతూ పోలింగ్ బూతుల్లో భద్రత, రూట్ మొబైల్ టీంలు, రూట్ ఇన్చార్జ్ లు, క్యూ.ఆర్.టీ, స్ట్రైకింగ్ ఫోర్స్ మరియు స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్ అన్ని రకాల ప్రత్యేక బృందాలు చేపట్టాల్సిన పనులు, నివారించాల్సిన అంశాలను స్పష్టంగా వివరించారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘనలను కఠినంగా పర్యవేక్షించి వెంటనే చర్యలు తీసుకోవాలి. అభ్యర్థులు, ఏజెంట్లు, రాజకీయ కార్యకర్తల ఒత్తిడి లేదా ప్రలోభాలకు లోనుకాకుండా పూర్తి నిష్పక్షపాతంగా విధులు నిర్వహించాలి. పోలింగ్ స్టేషన్ల వద్ద అనుమానాస్పద వ్యక్తులు, వాహనాలు, మద్యం, డబ్బు, ఉచితాలు పంపిణీ వంటి అక్రమాలపై నిఘా పెట్టాలని, ప్రతి ఓటరు స్వేచ్ఛగా ఎలాంటి భయం లేకుండా ఓటు వేయగల వాతావరణాన్ని కల్పించాలి. చిన్న గొడవలనైనా నిర్లక్ష్యం చేయకుండా వెంటనే పరిష్కరించి, శాంతి భద్రతలకు భంగం కలగకుండా చూడాలి అని సూచించారు. ఈ కార్యక్రమంలో గోదావరిఖని ఏసీపీ ఎం. రమేష్, సీఐ బి. రాజు, ఇన్స్పెక్టర్లు, ఎస్ ఐ లు,పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



## మనో చైతన్య వృత్తి శిక్షణ కేంద్రాన్ని సందర్శించిన జియం లలిత్ కుమార్



**గోదావరిఖని, జనంసాక్షి:**మనో చైతన్య వ ృత్తి శిక్షణ కేంద్రాన్ని ఆర్జీ. 1 జియం లలిత్ కుమార్ సందర్శిం చడం జరిగినది. ఈ సందర్బంగా మొదట మనో చైతన్య వ ృత్తి శిక్షణ కేంద్ర నిర్వాహుకులు క ృష? కుమార్ తో పలు విషయాల గురించి అడిగి తెలుసు కున్నారు. ఈ సందర్బంగా క ృష? కుమార్ వ ృత్తి శిక్షణ కేంద్ర నిర్వాహుకులు ఇక్కడ నెలకొల్పిన పరిశ్రమల గురించి, విద్యార్థులు తయారు చేస్తున్న వాటి గురించి జియంకి వివరించడం జరిగినది. ఈ సందర్బంగా జియం తెలియజేస్తూ ఇక్కడ వ ృత్తి శిక్షణ కేంద్రములో మనో వైకల్యము కూడా మరిచి పోయి దివ్యాంగులైన పిల్లలు వారిలో దాగి ఉన్న ప్రతిభ పాతవాలు మెరుగు పర్చేందుకు ఇక్కడి కేంద్రంలో వారిని సమాజంలో వివక్షకు గురికా కుండా అందరిలా సమాజంలో భాగం చేయాలని, వారికి అందరిలాగే వారికీ విద్య, ఉద్యోగ అవకా శాలు వ ృత్తి శిక్షణ కార్యక్రమాలు కల్పించినపుడు వారిలో ఆత్మవిశ్వాసం పెరుగుతుందని తెలిపారు. ఈ విధమైన వాతావరణం కల్పించినపుడు వారి మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుందని తెలిపారు. ఈ సందర్బంగా మనో చైతన్య వ ృత్తి శిక్షణ కేంద్రాన్ని నిర్వహిస్తూ మానసిక వికాలంగులతో తయారు చేస్తున్న స్వీట్ బాక్స్, బుక్స్ తయారు, టి కప్స్ తయారు, అగరువత్తులు తయారు చేయడం, ఎన్వలఫ్ కవర్స్, ఫైల్స్, ఫ్యాడ్స్, పేపర్ బైండింగ్, చాక్ పీస్ ల తయారు చేయడం జియం సందర్శించి మాసిక వికలాంగుల పిల్లలను, క ృష? కుమార్ ను అభినందనలు తెలియజేస్తూ వారు ఒక నూతన ఆవిష్కరణ అంకురార్పణ చేసారు అని అభినందనలు తెలిపారు. మున్ముందు సింగరేణి పూర్తీ సహాయ సహాకారం అందిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమములో యస్ ఓ టు జియం చంద్రశేఖర్, పర్సనల్ మేనేజర్ రవీందర్ రెడ్డి, సీనియర్ పర్సనల్ మేనేజర్ హన్మంత రావు, మనోచైతన్య బోధనా సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.


## ప్రజలే మా బలం బలగం సుజాతమ్మ తిక్కన్నగారు



**రామపురం గ్రామం డిసెంబర్ 10 (జనం సాక్షి)** రామపురం గ్రామ ప్రజలు బ్యాట్ గురుక్తు ఓటు వేసి తనను గెలిపించాలని సుజాతమ్మ గ్రామ మహిళలతో ర్యాలీగా ఇంటింటికి వెళ్లి తిరిగి ఓటును అభ్యర్థించారు తనను గెలిపిస్తే గ్రామాన్ని అభివృద్ధి చేస్తానని ప్రజలకు తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో సుజాతమ్మగారు తోపాటు గ్రామ ప్రజలు పాల్గొన్నారు రామాపురం ప్రజలు మీ యొక్క అమూల్య మైన ఓటును బ్యాట్ గుర్తుకు వేసి వేయించి అత్యధిక మెజారిటీతో గెలిపించవలసిందిగా గ్రామ ప్రజల్ని కోరడం జరిగింది ఒక్కసారి అవకాశం ఇవ్వండి గ్రామ అభివృద్ధి లక్ష్యంగా పెట్టుకొని నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూగ్రామాన్ని ఆదర్శవంతగా తీర్చుదుద్దు తానాని రామపురం సర్పంచ్ అభ్యర్థి సుజాతమ్మ ప్రజలను కోరారు ఆదివారం జరగబోయే పోలింగ్‌లో మీ యొక్క ఓటుని సద్వినియోగ చేసుకోవాల్సిందిగా కోరుచున్నాము

## ఎన్నికల నియమా వలికి ప్రతి ఒక్కరు కట్టుబడి ఉండాలి

## చెక్ పోస్ట్ వద్ద ఎమ్మెల్యే కేటీఆర్ వాహన తనిఖీ



**తంగళ్ళపల్లి డిసెంబర్ 10(జనంసాక్షి).**తంగళ్ళపల్లి మండలం జిల్లెల్ల జిల్లా సరిహద్దు జిల్లెల్ల వద్ద స్థానిక సంస్థల సర్పంచ్ ఎన్నికల నేపథ్యంలో ఏర్పాటు చేసిన చెక్ పోస్ట్ వద్ద బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల నియోజకవర్గ ఎమ్మెల్యే కేటీఆర్ వాహనాన్ని తనిఖీలు చేసిన పోలీసులు. సిరిసిల్ల పట్టణంలోని బిఆర్ఎస్ భవన్ లో ఏర్పాటుచేసిన ఆటో డ్రైవర్లకు,కార్మికులకు ఆత్మీయ భరోసా ఇన్సూరెన్స్ బాండ్ల పంపిణీ కార్యక్రమానికి హాజరుకానున్నారు. దానిలో భాగంగా హైదరాబాదు నుండి సిరిసిల్లకు వస్తుండగా జిల్లెల్ల చెక్ పోస్ట్ వద్ద కేటీఆర్ వాహనాన్ని తనిఖీలు నిర్వహించారు. తనిఖీలు నిర్వహిస్తున్న సమయంలో ఓ సాధారణ వ్యక్తి లాగా అధికారులకు కేటీఆర్ సహకరించారు. ఎన్నికల నియమావలికి ప్రతి ఒక్కరూ కట్టుబడి ఉండి వారు సూచించే నియమ,నిబంధనలను ప్రతి ఒక్కరు పాటించాలని ఈ సందర్భంగా కేటీఆర్ అన్నారు.

## గర్రెపల్లిలో బ్యాట్ గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించిన పులి వెంకటేశం గౌడ్



**సుల్తానాబాద్,డిసెంబర్ 10( జనంసాక్షి) :** గర్రెపల్లి గ్రామ సర్పంచ్ గా బ్యాట్ గుర్తుకు ఓటు వేసి తనను గెలిపించాలని గర్రే పల్లి గ్రామ సర్పంచ్ అభ్యర్థి పులి వెంకటేశం గౌడ్ మహిళలతో ర్యాలీగా వెళ్లి ఇంటికి తిరిగి ఓటును అభ్యర్థించారు. తనను గెలిపిస్తే గర్రెపల్లి గ్రామాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకువెళ్తానన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ పులి అనూష తోపాటు మహిళలు పాల్గొన్నారు.

## సర్పంచ్ అభ్యర్థికి సిపిఎం, సిఐటియు నాయకుల మద్దతు



**తంగళ్ళపల్లి డిసెంబర్ 10(జనం సాక్షి).**తంగళ్ళపల్లి మండల సిపిఎం, సిఐటియు అనుబంధ కార్మిక సంఘాల నాయకులు సర్పంచ్ అభ్యర్థి పెద్దూరి తిరుపతి కి మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా నాయకులు మూశం రమేష్, కోడం రమణ మాట్లాడుతూ కార్మికుల సమస్యలపై అవగాహన ఉన్న వ్యక్తి అని అన్నారు. బడుగు,బలహీన వర్గాల ప్రజలకు సమన్యాయం జరగాలంటే పెద్దూరి తిరుపతిని సర్పంచ్ గా గెలిపించాలని కోరారు. గ్రామంలోని సిపిఎం, సిఐటియు మద్దతిస్తున్న టువంటి పెద్దూరి తిరుపతి గుర్తు ఫుట్ బాల్ గుర్తుపై ఓటు వేసి అధిక మెజార్టీతో గెలిపించాలని కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు. తనకు మద్దతు ప్రకటించిన సిపిఎం,సిఐటియు నాయకులకు సర్పంచ్ అభ్యర్థి పెద్దూరి తిరుపతి కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో కార్మిక సమస్యలపై పోరాడ తానని వారి కి అండగా ఉంటానని బ్యాలెట్ నెంబర్ 4,ఫుట్ బాల్ గుర్తు మీద ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం,సిఐటియునాయకులు పాల్గొన్నారు.

## ప్రచారంలో దూసుకుపోతున్న బోందుగుల దేవి రెడ్డి

**ముస్తాబాద్ డిసెంబర్ 10 (జనం సాక్షి)**ముస్తాబాద్ మండలం కొండాపూర్ గ్రామంలో కాంగ్రెస్ అభ్యర్థి బోందుగుల దేవి రెడ్డి సర్పంచిగా బారిలో నిలబడి ఇంటింటికి తిరుగుతూ కత్తెర గుర్తుకు ఓటేసి నన్ను గెలిపించాలని మంగలి షాపులో ఓటర్ కు కటింగ్ తీస్తూ కొండాపూర్ గ్రామంలో అభివృద్ధి మరింత చెందడానికి మీ ఆశీర్వాదం ఉండాలని కోరుతున్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో వచ్చిన తర్వాత ఇందిరమ్మ ఇల్లు ,రేషన్ కార్డులు, పింఛన్లు, సన్నపట్లకు బోనస్ డబుల్ బెడ్ రూమ్ లకు మరమతుల పనులు కొనసాగుతున్నాయి, మరింత అభివృద్ధి చేయడానికి కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి దేవ్ రెడ్డికి కత్తెర ఓటేసి గెలిపించాలని కొండాపూర్ ప్రజలను కోరుతున్నారు

## కరీంనగర్ జిల్లా యూత్ కాంగ్రెస్ ఇన్ చార్జ్‌గా పెద్దెల్లి తేజస్వి ప్రకాష్



**గోదావరిఖని, జనంసాక్షి :**రామగుండంనియోజకవర్గానికి చెందిన యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అండ్ అడ్వకేట్ పెద్దెల్లి తేజస్వి ప్రకాష్ ని కరీంనగర్ జిల్లా యూత్ కాంగ్రెస్ ఇన్ చార్జ్‌గా నియమిస్తూ, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు జక్కిడి శివ చరణ్ రెడ్డి అధికారిక ఉత్తర్వులు జారీ చేశారుఈ సందరరేగా కరీంనగర్ జిల్లాలో యూత్ కాంగ్రెస్‌ను మరింత బలోపేతం చేసే దిశగా పనిచేయాలని సూచించారు.తన నియామకానికి సహకరించినరాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుకిజిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు అండ్ రామగుండం ఎమ్మెల్యే మక్కాన్సింగ్ రాజ్ ఠాగూర్ కిపిసిసి ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ల శ్రీనుబాబు కిజాతీయ యువజన కాంగ్రెస్ కార్యదర్శి సయ్యద్ ఖలీద్ అహ్మద్ కిరాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు శివ చరణ్ రెడ్డి కి తేజస్వి ప్రకాష్ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.తేజస్వి నియామకంపై కరీంనగర్ జిల్లా యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఆనందం వ్యక్తం చేశారు

## ప్రజలే మా బలం బలగం కొండ శ్రీనివాస్ గౌడ్



**ముస్తాబాద్ డిసెంబర్ 10 (జనం సాక్షి)**ముస్తాబాద్ మండల కేంద్రంలోని స్థానిక బీసీ నాయకులు కొండ శ్రీనివాస్ గౌడ్ మేజర్ గ్రామపంచాయతీలో ఉపసర్పంచ్ సేవలందించిన గుర్తింపు ఉంది, ఒక సామాజిక కార్యకర్త సర్పంచ్ అభ్యర్థిగా పోటీలో ఉంటూ రిమోట్ గుర్తుకు ఓటేసి గెలిపించాలని ముస్తాబాద్ పట్టణ ప్రజలను కోరుతున్నారు. చిన్నప్పట్నుండి కష్టజీవి ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీల కోసం శ్రమిస్తూ సామాజిక సేవలు చేస్తూ కరోనా, సమయంలో మండల కేంద్రంలోని కరో నా సందరరేగా పేషెంట్లకు అన్నము అందిస్తూ నిత్యయావసర రుకులు అందించిన ఘనత శ్రీనన్న. నిరుపేద పెళ్లికూతురులకు బియ్యము పట్టు వస్త్రాలు అందిస్తూ పటంలోని మంచి గుర్తింపు తెచ్చుకున్న శీనన్న. ఢిల్లీ స్థాయిలో జాతీయస్థాయి అవార్డు పొంది మంచి గుర్తింపు ఉన్న నాయకుడు పట్టణంలో శీనన్నను గెలిపించమంటూ ముందుకు వచ్చిన మహిళలు గ్రామస్తులు భారీ ఎత్తున ప్రచారంలో పాల్గొని రిమోట్ గుర్తుకే ఓటేసి గెలిపిస్తామని అంటున్న ప్రజలు

## మొదటి విడత సర్పంచ్ ఎన్నికలకు భద్రత ఏర్పాట్లు పూర్తి

## జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

**జగిత్యాల బ్యూరో డిసెంబర్ ( జనం సాక్షి)**జిల్లాలో జరుగుతున్న మొదటి విడత గ్రామపంచాయతీ ఎన్నికలను శాంతియుతంగా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు జిల్లా పోలీసు శాఖ అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్టు జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపిఎస్ గారు అన్నారు. బుధవారం బీమారం ,కోరుట్ల,మెట్ పల్లి లో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ సెంటర్ లను అదనపు ఎస్పీ తో కలిసి సందర్శించారు. ఈ యొక్క డిస్ట్రిబ్యూషన్ సెంటర్ నుండి ఆయా ప్రాంతాలకు ఎన్నికల సామగ్రి ని పటిష్ట పోలీస్ బందోబస్త్ మధ్య తరలించడం జరిగిందని ఎలాంటి ఆవాంఛనీయ సంఘటనలు జరగకుండా రూటు మొబైల్స్ ను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ గతంలో జరిగిన ఎన్నికల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎన్నికలు నిర్వహించడం జరిగిందని అదే స్ఫూర్తితో సర్పంచ్ ఎన్నికల నిర్వహణ పకడ్బందీగా నిర్వహిస్తామని అన్నారు. మొదటి విడతకి సంబంధించి 1172 పోలింగ్ కేంద్రాల లో పోలింగ్ జరుగుతుంది అని దీనికి సంబంధించి (843) మంది పోలీసు సిబ్బంది విధులు నిర్వర్తిస్తున్నారు అని అన్నారు. పటిష్ట ఎస్కార్ట్ తో పోలింగ్ సామాగ్రిని పోలింగ్ కేంద్రాలకు తరలించడం జరుగుతుంది (46) రూట్స్ లలో సిబ్బంది అప్రమత్తంగా ఉంటారని, స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్ , స్ట్రైకింగ్ ఫోర్స్ టీమ్స్ మరియు ఎస్.ఐ లతో పెట్రోలింగ్ టీమ్స్ ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఎన్నికలలో పోలీసుల విధి విధానాలపై పోలీస్ అదికారులకు ,సిబ్బందికి దిశానిర్దేశం చేశామని, పౌరుల స్వేచ్ఛకు భంగం కలగకుండా ప్రలోభాలకు తావు లేకుండా ప్రతి ఓటరు తమ ఓటు ను స్వేచ్ఛగా వినియోగించుకునే ఏర్పాట్లు చేయడం జరిగిందని అన్నారు . ఓటర్లు ఎవ్వరూ కూడా సెల్ ఫోన్ లు, మందుగుండు సామాగ్రి, ఇంక్ బాటిల్స్, వాటర్ బాటిల్స్, పోలింగ్ బూతు లోనికి తీసుకువెళ్లారాదని, సెల్ఫీలు దిగడం నిషేదం అన్నారు. ఎవరైనా చట్ట వ్యతిరేఖ కార్యకలాపాలకు పాల్పడితే చట్టపరంగా కఠినంగా వ్యవహరిస్తామన్నారు. ఎన్నికల సంఘంచే జారీ చేయబడిన నియమాలను పక్కగా అమలు చేస్తామన్నారు.



## భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగొద్దు

### ఏర్పాట్లను పరిశీలించిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



**వేములవాడ, డిసెంబర్ 10 (జనంసాక్షి):** రాబోయే మేడారం సమ్మక్క- సారక్క జాతరకు ముందుగా వేములవాడ రాజన్న దర్శించుకోవడం భక్తుల ఆనవాయితీ, ఈ సందర్భంగా జాతర దృష్ట్యా ముందస్తుగా భక్తులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా అన్ని ఏర్పాట్లు వేగవ ంతం చేయాలని ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ అధికారులతో కలిసి విస్తృతంగా పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన దేవస్థానం అధికారులతో కలిసి భక్తుల రద్దీ ఎక్కువగా ఉండే ఉచిత దర్శనం, కోడె క్యూలైన్,100 క్యూలైన్, 300 క్యూలైన్, కళ్యాణ కట్ట, విఐపి రోడ్డు క్యూలైన్లు పరిశీలించి, అక్కడ అవసరమైన వసతులను సమీక్షించారు.భక్తుల సౌకర్యార్థం ఏర్పాటు చేస్తున్న క్రింది అమరికలను ఆయన పరిశీలించార ుత్రాగునీటి సదుపాయం,దిశానిర్దేశం కోసం సైన్ బోర్డులు,పరిశుభ్రమైన మరుగుదొడ్లు, మూత్రశాలలు,స్నానాల గదులు (షవర్స్),లైటింగ్ సదుపాయాలు,ఫ్యాన్లు,సీసీ కెమెరాల వ్యవస్థ,భద్రతా రంగు లైన్ మార్కింగులు,స్వామివారి , అమ్మవారి గోడలపై డిజైన్స్,శానిటైజేషన్ ఏర్పాట్లు పరిశీలించారు..అధికారులకు సంబంధిత పనులను త్వరితగతిన పూర్తి చేసి, జాతర రోజుల్లో భక్తులకు ఎలాంటి లేకుండా పూర్తిస్థాయి సన్నాహాలు చేయాలని ఆదేశించారు.

## నిబంధనలకు అనుగుణంగా విధులు నిర్వర్తించాలి

### ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్



**వేములవాడ డిసెంబర్ 10 (జనంసాక్షి):** రాష్ట్ర ఎన్నికల సంఘం (ఎస్ ఈ సీ) నిబంధనలకు అనుగుణంగా విధులు నిర్వర్తించాలని ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్ ఆదేశించారు. గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో మొదటి ఫేజ్ ఎన్నికలు నిర్వహించనున్న సందర్భంగా కోనరావుపేట, చందుర్తి, వేములవాడ, వేములవాడ రూరల్ మండలాల్లో ఏర్పాటు చేసిన ఎన్నికల సామగ్రి డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలను ఇంచార్జి కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్ బుధవారం పరిశీలించారు.ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్ మాట్లాడారు. ఎస్ఈసీ ఆదేశాల ప్రకారం విధులు నిర్వర్తించాలని సూచించారు. బ్యాలెట్ బాక్సులు, బ్యాలెట్ పేపర్లు, ఇంక ఇతర సామగ్రి సరిచూసుకోవాలని సూచించారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రం నుంచి పోలింగ్ కేంద్రాలకు కేటాయించిన వాహనాల్లోనే ఎన్నికల సామగ్రి తరలించాలని స్పష్టం చేశారు. ఓట్ల లెక్కింపు అంశాలపై అవగాహన కల్పించారు. పోలింగ్ కేంద్రాలకు తరలివెళ్తున్న అధికారులు, సిబ్బందితో మాట్లాడారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రంలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, ఏఎస్పీ వేములవాడ ఆర్డీఓ రాధాభాయ్, జడ్పీ డిప్యూటీ సీఈవో గీత, డీవీహెచ్ఓ రవీందర్ రెడ్డి, జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీరాజం తహసీల్దార్లు, ఎంపీడీఓలు, ఎంపీఓలు తదితరులు పాల్గొన్నారు.

## కేటీఆర్‌ను కలిసిన బార్ అధ్యక్షుడు



**వేములవాడ, డిసెంబర్ 10(జనంసాక్షి):** భారత రాష్ట్ర సమితి (బిఆర్ఎస్) పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్)ను బుధవారం రాజన్న సిరిసిల్ల పార్టీ కార్యాలయంలో లో వేములవాడ కోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షులు గుడిసె సదానందం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కేటీఆర్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా నియామకం కావడం పట్ల సదానందం కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్ర మంలో వేములవాడ బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ చల్మెడ లక్ష్మీనరసింహారావు, పిఎసిఎస్ చైర్మన్ ఏనుగు తిరుపతిరెడ్డి ఉన్నారు.

## పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన బోధన్ సబ్ కలెక్టర్



**బోధన్, డిసెంబర్ 10 ( జనంసాక్షి ) :** సాలూర, బోధన్, ఎడపల్లి మండలంలోని గ్రామపంచాయతీ పోలింగ్ కేంద్రాలను బుధవారం బోధన సబ్ కలెక్టర్ వికాస్ మాహతో పరిశీలించారు. ఈ మేరకు ఎన్నికల అధికారులకు అందించిన సామాగ్రితో పాటు ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించే విధంగా నిబంధనలు కచ్చితంగా పాటించాలని ఆదేశించారు. ఆయన వెంట సాలూర ఎంపీడీవో శ్రీనివాస్, మండల విద్యాశాఖ అధికారిని రాజీ మంజుష, ఎన్నికల అధికారులు ఉన్నారు.

## పోలింగ్ జరిగే ప్రాంతాలలో పోలింగ్ బూతులను పర్యవేక్షించిన పోలీసు కమిషనర్



**బోధన్, డిసెంబర్ 10 ( జనంసాక్షి ) :** మొదటి విడత గ్రామపంచాయతీ ఎన్నికలు నిర్వహించే బోధన్ డివిజన్ పరిధిలోని పోలింగ్ బూతులను బుధవారం నిజామాబాద్ పోలీస్ కమిషనర్ సాయి చైతన్య పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ప్రధానంగా బోధన్ మండలంలోని సాలూర డిస్ట్రిబ్యూషన్ సెంటర్‌ను మరియు సాలూర మండలంలోని జాడి జమాల్‌పూర్, సాలూరా క్యాంప్, సాలూర పోలింగ్ కేంద్రాలను మరియు కౌంటింగ్ సన్నాహాలు ఎలా జరుగుతున్నాయో సందర్శించారు. ఈ సందర్భంగా పోలింగ్ బూతుల సంబంధించినటువంటి అధికారులతో మాట్లాడుతూ, మొదటి విడత గ్రామ పంచాయతీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని పోలీస్ శాఖ పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేసిందన్నారు. ఈ క్రమంలో బోధన్ డివిజన్ పరిధిలోని అన్ని పోలింగ్ బూత్ లలో ఏర్పాటు చేసిన పోలీస్ బందోబస్తు, భద్రత ఏర్పాట్లను పటిష్టంగా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఎన్నికల సమయంలో పాటించాల్సిన భద్రతా చర్యలు, ప్రజా శాంతిభద్రతల పరిరక్షణపై సూచనలు చేశారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఎలాంటి అనుచిత కార్యకలాపాలు, గుంపులుగా తిరగడం, ప్రలోభాలు లేదా బెదిరింపులకు తావు లేకుండా కట్టుదిట్టమైన పహారా నిర్వహించాలనీ తెలిపారు. అధిక ప్రాధాన్యత గల, సున్నిత పోలింగ్ స్టేషన్లలో అదనపు సిబ్బంది ని నియమించిన నేపథ్యం లో అప్రమత్తంగా వ్యవహారించాలని సూచించారు. పోలింగ్ కేంద్రాల చుట్టుపక్కల 100 మీటర్ల పరిధిలో 163 బిఎన్ఎస్ఎస్ అమలులో ఉన్నందున, నలుగురికి మించి వ్యక్తులు ఉండకుండా కఠినంగా పర్యవేక్షించాలని సూచించారు. ఎన్నికల నిబంధనలు ఉల్లంఘించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడంలో ఎలాంటి వెనుకంజ ఉండకూడదని ఆదేశించారు. ప్రజలు ధైర్యంగా, భయభ్రాంతులు లేకుండా తమ ఓటు హక్కును వినియోగించుకునేలా సిబ్బంది మర్యాదపూర్వకంగా, అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. చట్టాన్ని ఉల్లంఘించే వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకుంటామని, ప్రజలు నిరభ్యంతరంగా ఓటు వేయాలని తెలిపారు. ఆయన వెంట బోధన్ ఏసిపి శ్రీనివాస్, బోధన్ పట్టణ సీఐ వెంకటనారాయణ, రూరల్ ఎస్సై మచ్చేందేర్ రెడ్డి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## సర్పంచ్ ఎన్నికలకు సర్వం సిద్ధం

### ఎన్నికల సామగ్రి పంపిణీ చేసిన అధికారులు



**రుద్రంగి డిసెంబర్ 10 (జనం సాక్షి)**రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండలంలో గురు వారం జరగబోయే మొదటి విడత సర్పంచ్ వార్డు మెంబర్ల ఎన్నికల సందర్భంగా డిఆర్డీవో శేషాద్రి మండల ఎన్నికల అధికారి నటరాజ్ ఎన్నికల సిబ్బందికి ఎన్నికల సామగ్రిని పంపిణీ చేశారు.ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ...మండలంలోని మూడు గ్రామాలలో ఎన్నికలు జరుగుతున్నాయని ఎన్నికలకు సంబంధించిన అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని అన్నారు.పోలింగ్ సెంటర్లలో ఓటర్ల కోసం త్రాగు నీరు విద్యత్ ఏర్పాట్లు చేశామని అలాగే వికలాంగుల కోసం వృద్ధుల కోసం విల్ చెర్లు అందుబాటులో ఉన్నాయని అన్నారు.కౌంటింగ్ హాళ్ళో సిసి కెమెరాలు ఏర్పాటు చేశామని అన్నారు.ప్రజలు భయభ్రాంతులకు గురి కాకుండా వచ్చి స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు.

## ఎన్నికలకు ఏర్పాట్లు పూర్తి

**చొప్పదండి, డిసెంబర్ 10 ( జనం సాక్షి):** చొప్పదండి మండలంలోని 15 గ్రామ పంచాయతీలలో గురువారం జరిగే స్థానిక సంస్థల ఎన్నికలకు ఏర్పాట్లు పూర్తి అయ్యాయి. మండలంలో 16 గ్రామపంచాయతీ ఉండగా దేశాయిపేట గ్రామపంచాయతీ పాలకవర్గం ఏకగ్రీవంగా ఎన్నిక కాగా ,పెద్ద కురుమ పల్లె సర్పంచ్ 5 వార్డు స్థానాలు ఏకగ్రీవంగా అవడంతో మండలంలోని 14 గ్రామపంచాయతీలలో సర్పంచ్ వార్డు సభ్యులకు పెద్ద కుర్మా పల్లెలో మూడు వార్డు సభ్యుల స్థానాలకు గురువారం ఎన్నిక జరగనుంది. ఎన్నికల విధులలో పాల్గొనేందుకు పోలింగ్ సిబ్బంది చొప్పదండి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాల లో ఏర్పాటు చేసిన ఎన్నికల సామాగ్రి పంపిణీ కేంద్రంలో తమకు కేటాయించిన పోలింగ్ స్టేషన్లకు పోలింగ్ సిబ్బంది తరలి వెళ్లారు. మండలంలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికలను శాంతియుత వాతావరణంలోజరిగే విధంగా ఎస్సై నరేష్ రెడ్డి ఆధ్వర్యంలో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు.



## తాడిచెట్టు పైనుండి పడి గీత కార్మికుడికి తీవ్ర గాయాలు



**చిగురుమామిడి డిసెంబర్10 (జనం సాక్షి)** :మండలంలోని కొండాపూర్ గ్రామానికి చెందిన బుర్ర కళ్యాణ్ గౌడ్ అనే గీత కార్మికుడు తన వృత్తిలో భాగంగా బుధవారం సాయంత్రం తాడిచెట్టు ఎక్కి కళ్ళు దించుకొని దిగి వస్తుండగా ప్రమాదవశాత్తు మోకుజారి కింద పడడంతో తీవ్ర గాయాలు అయ్యాయి.తీవ్ర గాయాలతో ఇబ్బందులు పడుతున్న కళ్యాణ్ ను అక్కడే ఉన్న తోటి గీత కార్మికులు గమనించి హుస్నాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. తీవ్ర గాయాలతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితుడిని ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలని గౌడ సంఘం జిల్లా నాయకులు మార్క రాజ్ కుమార్ గౌడ్,గౌడ సంఘం అధ్యక్షుడు బుర్ర తిరుపతి గౌడ్,గుడాల సంపత్,గుడాల కుమార్ స్వామి,బుర్ర రవి,బుర్ర సదానందం, నారగోని శ్రీనివాస్, పైడిపల్లి కుమార్, గుడాల కుమారస్వామిలు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

## పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ కేంద్రంలో అకస్మిక తనిఖీ

### బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి



**పిట్లం డిసెంబర్ 10( జనం సాక్షి)**ప్రశాంత వాతావరణంలో గ్రామ పంచాయతీ ఎన్నికలు జరిగే విధంగా చర్యలు చేపట్టాలని బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి అధికారులకు సూచిం చారు. బుధవారం పిట్లం మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఉద్యోగుల పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ తీరును ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. జిల్లాలో మూడు విడతలుగా జరుగుతున్న గ్రామ పంచాయతీ ఎన్నికలను ఓటర్లు స్వేచ్ఛ యూత వాతావరణంలో ఓటు వేసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఆమె వెంట మండల తహసిల్దార్ రాజా నరేందర్ గౌడ్ ఎంపీడీవో రఘు తదితరులు పాల్గొన్నారు. పోస్టల్ బ్యాలెట్ లో 29 మంది ముందస్తు ఓటింగ్‌లి పిట్లం మండలంలోని బుధవారం వరకు 29 మంది ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కును వినియోగిం చుకున్నట్లు ఎంపీడీవో రఘు తెలిపారు స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ను ఏర్పాటు చేశారు దీంట్లో మండలంలోని 28 గ్రామ పంచాయతీలకు ఒక గ్రామ పంచాయతీ ఏకగ్రీవం అయింది. మిగతా 27 గ్రామ పంచాయతీలకు జరుగుతున్న ఎన్నికలకు 29 మంది ఉద్యోగులు విధులా దృష్ట్యా పోస్టల్ బ్యాలెట్ ద్వారా ముందస్తు ఓటు హక్కును వినియోగించుకున్నారని ఎంపీడీవో తెలిపారు

# పసుపు కొమ్ములతో విలువ ఆధారిత పదార్థాల తయారీ

## డా. బి. నవ్య, గృహవిజ్ఞాన శాస్త్రవేత్త



**ముత్తారం డిసెంబర్ 03 (జనంసాక్షి)**
పసుపు అనేది పసుపు కొమ్ము నుండి వచ్చే సుగంధ ద్రవ్యం.పసుపును సాధారణంగా భారతీయ ఆహార పదార్థాల తయారీలో రుచి లేదా రంగును పెంపొందించడానికి మసాలా దినుసుగా ఉపయోగిస్తారు.పసుపు వేరు నందు'కర్కుమిన్'అనే బయోయాక్టివ్ రసాయనం ఉండడంవలన ఆయుర్వేద వైద్యంలో ఔషధాల తయారీకి శతాబ్దాలుగా పసుపు కొమ్ములను ఉపయోగిస్తున్నారు.పసుపు అనేక ఆరోగ్య ప్రయోజనాలతో కూడి ఉంటుంది.దీనిని తీసుకోవడం వల్ల జీవక్రియ ప్రేగు కదలికలు మెరుగు అవుతాయి. జీర్ణశక్తి పెరగడం వల్ల కడుపు ఉబ్బటం, గ్యాస్ట్రిక్ సమస్యలు తగ్గుతేలు. పసుపులోని యాంటీ ఆక్సిడెంట్,యాంటీ ఇన్ ఫ్లమేటరీ లక్షణాలు శరీరానికి చాలా మేలు చేస్తాయి.. పసుపు రోగ నిరోధక శక్తిని పెంచి ఆరోగ్యాన్నికాపాడడమే కాకుండా చర్మ సమస్యల్ని కూడా దూరం చేస్తుంది.పసుపులోని ప్రత్యేక గుణాల వలన హార్ట్ ఫ్రెండ్లీ అని చెప్పవచ్చు.పసుపును ప్రతి రోజు తీసుకుంటే రక్తంలో కొలెస్ట్రాల్ తగ్గుతుంది.గుండె ధమనుల్లో కొవ్వు పెరగదు. శరీరంలో రక్త ప్రసరణ సాఫీగా సాగుతుంది. పసుపులో క్యాన్సర్ నిరోధక గుణాలు ఉంటాయి.ఇది కణాల నష్టాన్ని పూర్తిగా తగ్గించి కణితులు ఏర్పడకుండా చేస్తుంది.పసుపుతో తయారు చేయగల అనేక విలువలతో కూడిన ఉత్పత్తులు మార్కెట్లో భారీ వాణిజ్య ఆమోదయోగ్యత మరియు ఆరోగ్య ప్రయోజనాలు కలిగి ఉంటాయి. పసుపు ఒలియోరెసిన్,పసుపు చుక్కలు,కర్కుమిన్ పౌడర్, పసుపు పాలు మొదలైనవి కొన్ని ఉదాహరణలు. పసుపు కొమ్ములతో కింద తెలిపిన ఆరోగ్యవంతమైన విలువ ఆధారిత ఉత్పత్తులు తయారు చేసుకోవచ్చు.

**పసుపుపొడి కావలసిన పదార్థాలు**
**తాజా పసుపు కొమ్ములు**
**తయారీ విధానం:** తాజా పసుపు కొమ్ములు తీసుకొని, గ్రేడింగ్ చేసి, ముక్కలుగా కోసి, 70సీ సెం.గ్రే వద్ద 8-12 గంటలు ఎండబెట్టి, మెత్తని పొడి చేసి, జల్లడ పట్టుకోవాలి. ఈ పద్ధతిలో పసుపు పొడిని తక్కువ సమయములో తయారు చేసుకోవడమే కాకుండా 'కర్కుమిన్' శాతం అధికంగా ఉంటుంది.

**పచ్చి పసుపు ఊరగాయ**
**కావలసిన పదార్థాలు..**
పసుపు కొమ్ములు-1 కేజీ,ఆవ నూనె- 250 మి.లీ.,ఉప్పు- తగినంత
కారం -5 గ్రా,ఆవ పొడి- 30 గ్రా,వెనిగర్- 50 మి.లీ.,జీలకర్ర-15 గ్రా,సొంప-5 గ్రా.
**తయారీ విధానం**
తాజా పసుపు కొమ్ములను శుభ్రముగా కడిగి, తొక్క తీయాలి. వీటిని తురిమి తడి లేనంత వరకు అరబెట్టుకోవాలి. కడాయిలో నూనె వేడి చేసి జీలకర్ర, సొంపు, పసుపు తురుము వేసి అయిదు నిమిషాలు ఉడికించాలి.చల్లారాక ఇందులో కారం, ఆవ పొడి, ఉప్పు వేసి బాగా కలపాలి.తరువాత వెనిగర్ వేసి బాగా కలిపి గాజు సీసాలో నింపి పొడి ప్రదేశంలో నిలువ చేసుకోవాలి. ఈ పసుపు ఊరగాయ ఎక్కువ కాలం నిల్వ ఉంటుంది మరియు ఎప్పటికీ తాజా పసుపు రుచిని ఇస్తుంది.పచ్చి పసుపు పచ్చడి

**కావలసిన పదార్థాలు:**
పసుపు కొమ్ములు-1 కేజీ,ఆవ నూనె-250 మి.లీ,ఉప్పు- తగినంత
కారం-5 గ్రా,బెల్లం పొడి - 250,వెనిగర్ - 50 2. 5,జీలకర్ర - 15,సొంపు- 5
**తయారీ విధానం..**
తాజా పసుపు కొమ్ములను శుభ్రముగా కడిగి, తొక్క తీయాలి. వీటిని చిన్న ముక్కలుగా కోసి కదాయిలో తీసుకొని మూత మూసి పది నిమిషాలు ఉడికించాలి. చల్లారాక మిక్సీలో మెత్తగా రుబ్బుకోవాలి. కడాయిలో నూనె వేడి చేసి జీలకర్ర, సొంపు, పసుపు పేస్ట్, ఉప్పు, కారం వేసి బాగా కలపాలి. తరువాత బెల్లం పొడి, వెనిగర్ వేసి చిక్కబడే వరకు ఉడికించాలి.చల్లారాక గాజు సీసాలో నింపి పొడి ప్రదేశంలో నిలువ చేసుకోవాలి.ఈ పసుపు పచ్చడి శీతాకాలంలో జలుబు మరియు ఫ్లూ నుండి కూడా రక్షణ కల్పిస్తుంది.

**పచ్చి పసుపు పంజిరి..**

# నవాబుపేట గ్రామ అభివృద్ధి,ప్రజల సంక్షేమమే మాధ్యేయం..

- ○ బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి పిల్లి అంజలి వేణు...
- ○ ఉంగరం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి..



**చిగురుమామిడి డిసెంబర్ 10 (జనంసాక్షి):** నవాబుపేట గ్రామ అభివృద్ధి,ప్రజా సేవ,ప్రజా సంక్షేమమే తన ప్రధాన లక్ష్యంగా బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థిగా తన ఉంగరం గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపిం చాలని పిల్లి అంజలి వేణు కోరారు. నవాబుపేట గ్రామంలో ఉంగరం గుర్తు అభ్యర్థి అంజలి వేణు గెలుపు దిశగా ప్రచారంలో దూసుకుపోతున్నారు.గ్రామ ప్రజలు,ఓటర్లు ఆదరించి ఆశీర్వదించి ఉంగరం గుర్తుకు ఓటు వేసి సర్పంచ్ గా గెలిపిస్తే ప్రజల రుణం తీర్చుకుంటానని చెప్పారు. గ్రామలోని అన్ని వర్గాల ప్రజలతో స్నేహపూర్వకంగా ఉంటూ ఆత్మబంధువుగా అంజలి నిలుస్తున్నారు. చదువుకున్న యువతి సర్పంచ్ అభ్యర్థిగా రావడంతో ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. గడపగడపకు ప్రచారంలో అంజలికి ప్రజల నుండి అనూహ్య స్పందన లభిస్తుంది.ఈ ప్రచారంలో నాయకులు దేవసాని కిరణ్ కుమార్ రెడ్డి,హనుమడ్ల సత్యనారాయణ, కూతురు శరభద్దన్ రెడ్డి,మక్బుల్ పాషా, దోనపాటి కృష్ణారెడ్డి, పోతరవేణి రాజయ్య, మద్దెల రమేష్,కర్నాల శ్రీనివాస్,రమేష్ తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఓగులాపూర్ లో గెలుపు దిశగా దూసుకెళ్తున్న బ్యాట్ గుర్తు..

- ○ కోమటిరెడ్డి కవిత శ్రీనివాస్ రెడ్డి ప్రచారానికి జనం నీరాజనం..
- ○ఎవరికి ఆపద వచ్చిన పెద్ద కొడుకు లెక్క వెంట ఉంటాం..




**చిగురుమామిడి డిసెంబర్ 10(జనంసాక్షి):** నిత్యం ప్రజల్లో ఉండి గ్రామాభివృద్ధి కోసం కృషి చేస్తూ ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా,గ్రామంలో ఎవ్వరికీ ఆపద వచ్చిన పెద్ద కొడుకు లెక్క వెంట ఉండి పరిష్కారానికి కృషి చేస్తున్న తమ బ్యాట్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓగులాపూర్ సర్పంచ్ అభ్యర్థి కోమటిరెడ్డి కవితా శ్రీనివాస్ రెడ్డి జోరుగా ప్రచారం నిర్వహిస్తున్నారు. ఓగులాపూర్ గ్రామంలో బ్యాట్ గుర్తు అన్ని వర్గాల ప్రజల మద్దతుతో గెలుపు దిశగా దూసుకెళ్తుంది.దశాబ్దాల కాలంగా ఒగులాపూర్ గ్రామ ప్రజల వెంట ఉంటూ ఎన్నో సేవలందిస్తున్న కోమటిరెడ్డి కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉండి అత్యధిక మెజార్టీతో గెలిపిస్తామని ప్రజలు చెబుతున్నారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ ఆశీస్సులతో గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని, ప్రజలందరి సహకారంతో సమస్య లను పరిష్కరించేందుకు ముందుంటామని చెప్పారు. గ్రామంలో ఏ వార్డుకు వెళ్లిన కోమటిరెడ్డి కవిత శ్రీనివాస్ రెడ్డిలకు జనం నీరాజనం పలుకుతున్నారు.బ్యాట్ గుర్తుకు ఓటు వేసి ఆశీర్వదించి గెలిపించాలని ప్రజలను కోరుతున్నారు.కోమటిరెడ్డి కవిత శ్రీనివాస్ రెడ్డి ప్యానల్ వార్డు సభ్యులందరినీ అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కోమటిరెడ్డి ముత్యంరెడ్డి, ఎంద్ర అంజయ్య,కోమటిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి,ఇల్లందులో వేంకటాచారి, ఎంద్ర శ్రీనివాస్,జెల్లా శంకర్,తాటిపల్లి వినయ్ కుమార్,బోయిని లింగం,బూడిద శేఖర్,జెల్లా శ్రీనివాస్,దొడ్ల రాజు,గుంటి సతీష్,సురుగురి ప్రదీప్ రెడ్డి,గుంటి హరీష్,బాణాల రమణారెడ్డి, తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# గంభీరావుపేట గ్రామ సర్పంచ్ గా నన్ను ఆశీర్వదించండి

## యువత గ్రామ అభివృద్ధి కోసం సరైన నిర్ణయం తీసుకోవాలి

## అభ్యర్థి చేరాల లహరిక



**గంభీరావుపేట డిసెంబర్ 10(జనంసాక్షి):**
గంభీరావుపేట పట్టణ సర్పంచ్ పదవికి పోటీ చేస్తున్న చేరాల లహరిక,ప్రజల అభివృద్ధి ఆశయాలను కేంద్రీకరించిన ప్రణాళికలను గ్రామస్తుల ముందుంచారు. ఇంటింటి ప్రచారంలో భాగంగా బుధవారం రోజు 6 వార్డులో ప్రచారంలో లహరిక మాట్లాడుతూబి మీ ఇంటి ఆడబిడ్డను, చదువుకున్న విద్యావంతురాలని నాకు ఒక్క అవకాశం గంభీరావుపేట అభివృద్ధి కొరకు ఇవ్వాలంటూ, కెసిఆర్ కేటీఆర్ చేసినటువంటి మండల అభివృద్ధి పనులు చూసి ఆలోచన చేసి మరి ముఖ్యంగా యువత ఓటు వేయాలని "మీ ఆశ, మీ నమ్మకం" మీతోనే అనే నినాదంతో సాగుతున్న తన ప్రచారంలో, గ్రామంలోని ప్రతి సమస్యకు శాశ్వత పరిష్కారం తీసుకురావడమే తన లక్ష్యమని స్పష్టం చేశారు. ప్రజల ఆశీస్సులతో ముందు కూడా అదే శ్రద్ధతో గ్రామ సమస్యలను ఎదుర్కొంటామని తెలిపారు. పట్టణంలోని ఏ సమస్య వచ్చిన ముందుండి తీరుస్తానని నాకు ఒక్క అవకాశం ఆలోచన చేసి అభివృద్ధి వైపు ఓటు వేయాలని కోరారు. మీ సేవలో నిలబడేందుకు నాకు అవకాశం ఇవ్వండి" అంటూ "బ్యాట్" గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని గ్రామస్థులను కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పాప గారి వెంకటస్వామి గౌడ్, చేరాల వెంకటస్వామి గౌడ్, నాగరాజుగౌడ్, కూర సురేష్, బిక్షపతి, ఆనందం, నాగారపు దేవేందర్, శివయ్య, రమేష్ తదితర బిఆర్ఎస్ నాయకులు పెద్ద మొత్తంలో పాల్గొన్నారు.

# ఆదరించండి అభివృద్ధి చేస్తా!

## తొగర్రాయి సర్పంచ్ అభ్యర్థి ఊ ట్కూరి తిరుమల



**సుల్తానాబాద్,డిసెంబర్ 10(జనంసాక్షి) :** తొగర్రాయి గ్రామ సర్పంచిగా ఆదరించి అత్యధిక మెజార్టీతో గెలిపిస్తే రుణపడి ఉండి అభివృద్ధి చేసి చూపిస్తానని సర్పంచ్ అభ్యర్థి ఊట్కూరి తిరుమల వేడుకున్నారు. బుధవారం తొగర్రాయి గ్రామంలో ఇంటింటికి తిరిగి బ్యాట్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. తొగర్రాయి గ్రామంలో ఉన్నటువంటి ప్రతి సమస్యను తన సమస్యగా స్వీకరించి ప్రజల కష్టసుఖాల్లో తోడుగా ఉంటానని ఈ సందర్భంగా స్పష్టం చేశారు. తొగర్రాయిని సుందరంగా తీర్చిదిద్దడమే తన లక్ష్యమని ఆదరించాలని ప్రజలను వేడుకున్నారు. ఈనెల 17న జరగనున్న సర్పంచ్ ఎన్నికల్లో బ్యాట్ గుర్తుకుఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఇంటింటికి తిరిగి అన్ని వర్గాల ప్రజలను ఉట్కూరి తిరుమల వేడుకున్నారు. మొదటిరోజు ప్రచారంలో ఉట్కూరి తిరుమలకు మంచి స్పందన లభించింది. ఈ కార్యక్రమంలో మాజీ మండల ప్రజా పరిషత్ వైస్ చైర్మన్ ఊట్కూరి శ్రీనివాస్ గౌడ్ తో పాటు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.